విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం

విశాలాంధ్ర - ముత్తుకూరు : రాష్ట్రంలోని ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని, పార్టీ మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి ఎంపీపీ గండ వరం సుగుణలు తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష పథకం కింద బుధవారం మండలంలోని వల్లూరు సచివాలయం పరిధిలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని పార్టీ మండల కన్వీనర్ మెటా విష్ణువర్ధన్ రెడ్డి ప్రారంభించారు. తొలుత జరిగిన సభకు ఎంపీడీవో లక్ష్మణ కుమార్ అధ్యక్షత వహించారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందిస్తున్న తమ ప్రభుత్వం, అలాగే ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతో ప్రతి సచివాలయ పరిధిలో ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించి అనారోగ్యంతో ఉన్న వారిని గుర్తించి ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి వారికి వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం హార్టికల్చర్ విశ్వవిద్యాలయ కమిటీ డైరెక్టర్ దూరు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో ఏడు రకాల వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. స్థానిక నాయకులు మాట్లాడుతూ వైద్యం చేయించుకున్న ప్రతి ఒక్కరికి ఉచితంగా మందులు కూడా పంపిణీ చేస్తున్నామని ఆయన తెలిపారు. అనంతరం జగనన్న వైద్య కిట్లను రోగులకు పంపిణీ చేశారు. అలాగే ఐసిడిఎస్ ఏర్పాటు చేసిన స్టాల్స్ ను కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పర్ల కొండ ప్రతాప్, వైద్యులు చందన ప్రియ, హర్షిత, సుశీల, శ్రీనివాసులు, సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆదాలనగర్‌లో మత్స్య సాగుబడి

విశాలాంధ్ర - ముత్తుకూరు : మండల కేంద్రంలోని మత్స్యకార కాలనీ అయిన ఆదాల నగర్‌లో బుధవారం మత్స్య సాగుబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్తుకూరు గ్రామ సచివాలయ ఫిషరీస్ అసిస్టెంట్ షేహా తాజ్ మత్స్యకారులను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్యకారుల సంక్షేమానికి అనేక పథకాలను రూపొందించాయని వాటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఆక్వా సాగు చేసే రైతుల కోసం కిసాన్ క్రెడిట్ కార్డులు, బ్యాంకు రుణాలు వంటి వాటిని ప్రభుత్వాలు అందిస్తున్నాయి అన్నారు. అలాగే ప్రధానమంత్రి సాగు యోజన పథకం కింద మత్స్యకారులకు, ఆక్వా సాగుదా రులకు కూడా అనేక పథకాలు ఉన్నాయని వాటిని కూడా సద్వినియోగం చేసుకోవాలని ఆ పథ కాలను ఆమె వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకార భరోసాను సముద్రంలో వేట లేని సమ యంలో మత్స్యకారుల జీవనోపాధికి ఇబ్బందులేకుండా అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో దొరువుల పాలెం సచివాలయ ఫిషరీ అసిస్టెంట్ స్వాతి, మత్స్యకార నాయకులు పాల్గొన్నారు.

ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీకి
జేయన్‌టియు అధికారులు అభినందనలు

: డాక్టర్ కంచర్ల విజయ శ్రీనివాస్

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీకి యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజిసి) గతవారం మంజూరు చేసిన అటానమస్ గుర్తింపునకు సంబంధించిన అధికారిక ఉత్తర్వులను జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్ (వి సి) జి.ప్రసాద్ రాజు ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కే.విజయ్ శ్రీనివాస్ కు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా వి సి ని విజయ శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపి,శాలవాతో సత్కరించారు.జే యన్ టి యు వి సి తో పాటు ఈ కార్యక్రమంలో డైరెక్టర్ అకడమిక్ ప్లానింగ్(డి ఏ పి)కె.వెంకట్ రెడ్డి, డైరెక్టరు అకడమిక్ ఆడిట్ సాయిబాబా,అసిస్టెంట్ రిజిస్ట్రార్ వై వి మురళి కుమార్, ఐ ఐ ఐ పి%ఉ% టి డైరెక్టర్ కే వి. ఎస్ మురళీక్రిష్ణ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్ సిఇ ఎన్. రామకృష్ణయ్య ప్రకాశం యాజమాన్యాన్ని అభినందించడం తనకు చాలా సంతోషాన్నిచ్చిందని డాక్టర్ విజయ శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత కాలేజీ అయినా సమర్థవంతులైన అధ్యాపకులతో పి హెచ్ డి ప్రొఫెసర్లతో కాలేజీ నడుపుతు పర్మినెంట్ అఫ్లియేషన్, అటానమస్ సాధించడం అభినందనీయమని జెఎన్టియు అధికారులు ప్రశంసించారన్నారు. పరీక్షలు నిర్వహణ గతం కంటే సమర్థవంతంగా నిర్వహించి మంచి ఫలితాలను సాధించాలని సి ఇ వెంకట్ రెడ్డి సూచించారని,పి ఇ సి ఎగ్జామ్స్ సూపరిండెంట్, ప్రిన్సిపల్ డాక్టర్ సి.హెచ్.రవి కుమార్ పేర్కొన్నారు. కాలేజీ ఏ.వో వి.హరిబాబు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

బృందావనార్చన సేవ

విశాలాంధ్ర - లింగసముద్రం: మండల పరిధిలోని మొగిలిచెర్ల అవధూత శ్రీ దత్తాత్రేయ స్వామి వారు చివరి దశ సాధన కోసం, ఇప్పుడు మొగిలిచెర్ల కి దగ్గరలో ఉన్న మన దత్తక్షేత్రాన్ని నిర్దేశించుకున్నారన్న విషయం మన దత్తబంధువులందరికీ విదితమే. శ్రీ స్వామి వారు సాధన చేసుకునేందుకు వీలుగా ఆశ్రమ నిర్మాణం తామే ప్రత్యక్షంగా ఉండి మరీ పర్యవేక్షించుకున్నారు, ఎందుకంటే వారి మోక్షప్రాప్తిని నిర్ధారించే ఈ ఆవాసంలో ఎటువంటి పొరపాట్లు జరగకూడదు అని. అయితే, ఆశ్రమ నిర్మాణ కర్త అయిన మీరాశెట్టి గారికి కానీ, స్థలం ఇచ్చిన పవని కుటుంబీకులకు కానీ, శ్రీ స్వామి వారు ఇచ్చిన ఆశ్రమ ప్రథమ ప్రణాళికలో మనం ఇప్పుడు బృందావనం గా వ్యవహరిస్తున్న నేల మాళిగ గురించి ఎటువంటి ప్రస్తావన లేదు. కేవలం ఆశ్రమ నిర్మాణం జరుగుతున్న సమయంలో మాత్రమే, అక్కడ ఉన్న నిర్మాణ కార్మికులకు చెప్పి ఈ నేలమాళిగను స్వయంగా శ్రీ స్వామి వారే నిర్మింప చేయించుకున్నారు. అటుపైన శ్రీ స్వామి వారి తీక్షమైన తపోసాధనకు ఈ నేలమాళిగ ఆవాసంగా మారింది. అంతే కాదు, శ్రీ స్వామి వారు కాపాలమోక్షం పొందిన తరువాత, శ్రీ స్వామి వారు సాధన చేసుకున్న కొన్ని విశేష వస్తువులతో పాటు, శ్రీస్వామివారి పార్థివ దేహాన్ని సైతం మనం బృందావనంగా వ్యవహరిస్తున్న నెలమాళిగలో నిక్షిప్తం చెయ్యడం అయ్యింది. అంతటి మహా తపస్సుకు, తపస్వికి నిలయం అయ్యింది కనుకనే, ఇప్పటికీ కొంత మంది భక్తులకి, బృందావన దర్శనం చేసే సమయంలో ఒకరకమైన ప్రకంపనలకు లోనవుతారు. ఇక అంతటి మహిమాన్విత, తపఃశక్తి నిలయమైన బృందావనాన్ని అర్చించే భాగ్యన్ని శ్రీ దత్తాత్రేయ స్వామి మందిరం, మొగిలిచెర్ల వారు ఈ శుక్రవారం అనగా తేదీ : 06-10-2023 నాడు భక్తులకి కల్పిస్తున్నారు. ఈ సేవ, పైన చెప్పిన తేదీలో ఉదయం 9.30 గంటలకు ప్రారం భమయ్యి మధ్యాహ్నం 12.30 గంటలకు ముగుస్తుంది. శ్రీ స్వామి వారు నైష్ఠిక బ్రహ్మచారి కనుక, ఈ సేవకు పురుషులు మాత్రమే అర్హులు. ఆ సమయంలో స్త్రీలు శ్రీ స్వామి వారి అనేక కైంకర్యాలకు వాడే వస్తువులని శుభ్రం చెయ్యవొచ్చు. ఎలా అయితే పల్లకిని మోసి మనకి శ్రీ స్వామి వారి పైన మన భక్తిని చాటుకొని మన విన్నపాలని విన్నవిం చుకుంటామో, అలానే బృందావనార్చన సేవ కూడా శ్రీ స్వామి వారి కరుణకి పాత్రులు కావడానికి ఒక దివ్య మార్గం. ఇంతటి మహాకార్యంలో పాల్గొనడానికి మరిన్ని వివరాల కోసం, క్రింద ఇచ్చిన నంబర్లను సంప్రదించగలరు.ఈ క్రింది ఫోన్ నెంబర్ల ద్వారా నెంబర్ : 85559 52927, 82475 77991, ఫోను చేసి సంపూర్ణ సమాచారం అందుకోగలరని భక్తులకు దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్త పవని నాగేంద ప్రసాద్ సూచించారు

జగనన్నకు చెబుదాం కార్యక్రమం ఎంతో ముఖ్యమైనది

రెవిన్యూ సమస్యల పరిష్కారానికి ముందుకు సాగాలి
నిర్దిష్ట సమయంలో సమస్యలు పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - లింగసముద్రం: రెవెన్యూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు జిల్లా కలెక్టర్ ఎం. హరి నారాయ ణన్ పేర్కొన్నారు. లింగసముద్రం మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జిల్లా కలెక్టర్ హరినారాయణన్, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజల నుండి అందిన అర్జీలను సంబంధిత అధికారులకు ఇచ్చి నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించాలని ఆదేశాలి చ్చారు.నిర్ణీత గడువు లోగా పరిష్కారం కాకపోతే తన దృష్టికి తీసుకు రావా లాన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాంలో రెవెన్యూకు సంబందించిన సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని,వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంతు న్నామన్నారు.భూ సమస్యలు శాశ్వ తంగా పరిష్కరించాలనే లక్ష్యంతో ప్రభుత్వం జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష కార్యక్రమం ద్వారా భూముల రీసర్వే చేపట్టిన ట్లు చెప్పారు. అలాగే గ్రామాల్లో మ్యూటేషన్లు, ఎఫ్ లైన్ సర్వే, వెబ్ ల్యాండ్ లో లోటుపాట్లు సరి చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు చెప్పారు. గ్రామ స్థాయిలో ప్రజల సమస్యలు పరిష్కరించాలనే లక్ష్యంతో మండల కేంద్రాల్లో ముందుగానే షెడ్యూలు ప్రక టించి ప్రతి బుధవారం, శుక్రవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లా కేంద్రానికి రాలేని గ్రామాల ప్రజల సమస్యలు తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరించడం, సంతృప్తికర స్థాయిలో పరిష్కరించేందుకు మండల కేంద్రాల్లో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

లింగసముద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు. 60 అర్జీలను ప్రజలు అందజేశారని, నిర్ణీత గడువులోగా ఈ అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు చేపడతామన్నారు. ప్రతి మండలంలో కూడా షెడ్యూల్ ప్రకారం జగనన్నకు చెబుదాం కార్యక్రమంజరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కందు కూరు సబ్ కలెక్టర్ శోభిక, జడ్పీ సీఈవో బి చిరంజీవి, డిపిఓ సుస్మిత, డిఆర్డిఎ, డ్వామా, హౌసింగ్ పీడీలు సాంబ శివారెడ్డి, వెంకట్రావు, నాగరాజు, సర్వే రికార్డుల ఏడి హనుమాన్ ప్రసాద్, ఐసిడిఎస్ పిడి హేనా సుజన్, డిఇఓ గంగాభవాని, సిపిఓ ఏఎస్ రాజు, పలువురు జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు ఉచితంగా యూనిఫాంల వితరణ

విశాలాంధ్ర- కందుకూరు రూరల్ : టి. ఆర్. ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల,కందుకూరు నందు తెలుగు అధ్యాపకురాలు, షేక్ షానాజ్ బేగం 15 మంది పేద విద్యార్థులకు యూనిఫామ్స్ ఉచితంగా అందించారు. వారి స్నేహితురాలైన హనుమంతుని పాడు మండలం, సీతారాంపురం హై స్కూలు ఉపాధ్యాయురాలు, కె.నిర్మల చేత మరి కొంతమంది విద్యార్థులకు యూనిఫార్మ్ ఉచితంగా బహూకరించారు.ఈ సందర్భంగా వారిరువురికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎమ్. రవికుమార్, అధ్యాపక సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆరోగ్య అవగాహనా సదస్సు

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు ఈఎస్టీ (ఈయన్‌టి) విభాగానికి సంబంధించి ఆరోగ్య అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ సదస్సుకు ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.రవికుమార్ అధ్యక్షత వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ చీకటి పల్లి హరీష్ కుమార్, చెవి, ముక్కు గొంతు కు సంబంధించిన అనేక విషయాలు మీద విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైనసైటిస్, గురక, ఇయర్ ఫోన్స్, ఇయర్ బడ్లు అధికంగా వాడటం వలన చెవులకు కలిగే హాని, వర్టిగో తదితర రుగ్మతలకు సంబంధించి అనేక విషయాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రంథాలయం తనిఖీ

విశాలాంధ్ర- మర్రిపాడు: మండల కేంద్రం లోని శాఖ గ్రంథాలయంను జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కె. కుమార రాజా బుధవారం వార్షిక తనిఖీ లో భాగంగా సందర్శించారు.ఈ సందర్భంగా గ్రంథాలయం లోని రికార్డు లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే మెంబర్ షిప్, లీడర్ షిప్ పెంపు చేయాలని సలహాలు సూచనలు చేశారు. 2022-23సం"నికి గ్రంథాలయానికి 890కొత్త పుస్తకాలు సరఫరా చేశామని, ఇంకా నిరుద్యోగ పోటీ పరీక్షలు రాసే విద్యార్థుల కోసం ఆన్ డిమాండ్ ద్వారా వారు కోరిన పుస్తకాలు సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. వర్షాలకు భవనం ఉరుస్తూ పుస్తకాలు తడుస్తున్నాయని, గ్రంథాలయ భవన మరమ్మత్తు లు కోసం నిధులు మంజూరు చేయాల్సిందిగా గ్రంథాభాండాధికారి కోరారు. గ్రంథాలయ సెస్ విషయం లో మండల స్థాయి అధికారులను కలుస్తూ కృషి చేయాలని సూచించారు. ఆయన వెంట ఇంచార్జ్ గ్రంథాభాండాధికారి డి. నారాయణ రావు, కె. ఎన్. పల్లి బిడిసియల్ నిర్వాహురాలు బి. ప్రభావతి ఉన్నారు.

మృతదేహాలు లభ్యం

విశాలాంధ్ర - ముత్తుకూరు : చనిపోయిన గేదె కోసం చెరువులో దిగి చనిపోయిన లింగారెడ్డి మురళి రెడ్డి, రావూరు బాబిరెడ్డి మృతదేహాలను బుధవారం తెల్లవారుజామున స్థానిక ఎస్సై శివ కృష్ణారెడ్డి గజ ఈతగాళ్ల సహకారంతో బయటకు తీశారు. బయటకు తీసిన మృతదేహాలను వెంటనే పోస్టార్టం నిమిత్తం నెల్లూరులోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసిదర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు. మేనమామ మేనల్లుడు చనిపోవడంతో మామిడిపూడి , ముత్తుకూరులో నీ మృదుల కుటుంబాల వద్ద రక్తసంబంధీకులు బంధువులు కన్నీరు మున్నీరయ్యారు.

అవినీతిలో అగ్రస్థానం వైసిపిదే

- 26వ రోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్షలు

విశాలాంధ్ర - కావలి : అవినీతిలో అగ్ర స్థానం వైసీపీ దే అని కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా కావలి నియోజకవర్గ టిడిపి పార్టీ కార్యాలయం వద్ద నియోజకవర్గ స్థాయిలోని టిడిపి పార్టీ కుటుంబ సభ్యులతో 26వ రోజు రిలే నిరాహార దీక్షలు సుబ్బానాయుడు ఆధ్వర్యంలో బుధవారం జరిగాయి. దీక్షలో పాల్గొన్న వారంతా "మేము సైతం - బాబు కోసం", "సైకో పోవాలి- సైకిల్ రావాలి", "తెలుగుదేశం పార్టీ వర్ధిల్లాలి", "మాలేపాటి నాయకత్వం వర్ధిల్లాలి", అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సుబ్బానాయుడు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా 26 రోజులుగా మేము శాంతియుతంగా ఈ రిలే నిరాహార దీక్షలను చేపడుతున్నామని, కక్ష సాధింపు చర్యలో భాగంగా చంద్రబాబును అరెస్ట్ చేసిందని, ఈ వైసీపీ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. ప్రతి ఒక్కరూ చంద్రబాబును అరెస్టు చేసిన విధానాన్ని ఖండిస్తున్నారని అన్నారు, జగన్మోహన్ రెడ్డి కావాలని చంద్రబాబు పై పగబట్టి జైలుకు పంపారనే భావన ప్రజల్లో ఉందన్నారు. ముఖ్యమంత్రి చేతగాని పరిపాలనను, సైకో మనస్తత్వాన్ని గమనిస్తున్న ప్రజలు, రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెప్పటం ఖాయమన్నారు. ఈసారి కావలిలో ఖచ్చితంగా తెలుగుదేశం పార్టీ జెండా రెపరెపలాడుతుందని తెలియజేశారు.

గర్భవతులు, బాలింతలకు ఆరోగ్యం పై అవగాహన

విశాలాంధ్ర - కావలి : డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో స్థానిక సంకులవారి తోటలోని మూడు అంగన్ వాడీ కేంద్రాలలో బుధవారం ఆరోగ్య అవగాహన సదస్సు నిర్వహించారు. డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహరరెడ్డి, డైరెక్టర్ తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త మాలకొండారెడ్డి మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకుంటూ రక్తహీనత లేకుండా చూసుకుంటూ క్రమం తప్పకుండా డాక్టర్ల చేత వైద్య పరీక్షలు చేయించుకుంటూ ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వాలని, అదేవిధంగా లింగవివక్షత వుండరాదని అవగాహన కల్పించారు. తదుపరి డాక్టర్ రామ్ సెంటర్ వారు విద్యార్థులకు వాటర్ డ్రమ్ము ,గర్భవతులు, బాలింతలకు ఐరన్, పోలిక్ సిరప్ లు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో ఎ.యన్. యమ్ నీలిమ, అంగన్వాడీ టీచర్లు రాజ్యలక్ష్మి, రుక్మిణీ, పద్మావతి, ఆశా కార్యకర్తలు సుమతీ, స్రవంతి, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

120 మంది గిరిజనులకు అన్నదానం

విశాలాంధ్ర - కావలి : సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో కావలి పట్టణానికి చెందిన కసుకుర్తి ప్రసాద రావు 5వ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు కసుకుర్తి సౌందర్ రాజన్ సహకారంతో కావలి పట్టణ పరిసర ప్రాంతమైన బుడంగుంట గిరిజన ప్రాంతంలో 120 మందికి చికెన్ బిర్యానీ, అరటి పండ్లతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వర్ధంతి సందర్భంగా ఆడంబరాలకు పోయి వృధా ఖర్చులు చేయకుండా పేదలకు అన్నదానం చేయడం గొప్ప విషయం అని వక్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాత కసుకుర్తి. సౌందర్ రాజన్, వారి కుటుంబ సభ్యులు జి దుర్గా ప్రసాద్, సంస్థ సభ్యులు యమ్ వి యన్ ప్రసాద్ రావు, షేక్ షఫీ, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొని అన్నదానం చేశారు.

----- చంద్రన్న కోసం -----
ఆందోళన, ఆవేదన

- టీడీపీ నిరసనలకు యువత, మహిళల సంఘీభావం
- రిలేదీక్షలకు స్వచ్ఛందంగా తరలివస్తున్న వివిధవర్గాల ప్రజలు
- ఇంటూరి ఆధ్వర్యంలో 22వ రోజు కొనసాగింపు

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : 25 రోజులుగా రాజమండ్రి జైలులో ఉన్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్యం, భద్రతపై తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో ఆందోళన, ఆవేదన రోజురోజుకు పెరుగుతున్నాయి. ఆయనకు సంఘీభావంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నేతలు, కార్యకర్తలు వివిధ రూపాల్లో నిరసన తెలియజేస్తున్నారు. పార్టీ పిలుపు మేరకు కందుకూరు నియోజకవర్గంలో, ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఇప్పటికే అనేక కార్యక్రమాలు చేపట్టారు. చంద్రబాబు అరెస్టు అయిన మరుసటి రోజు నుంచే ధర్నాలు, ర్యాలీలు చేపట్టడంతో పాటు అప్పటినుంచి చేపట్టిన రిలే దీక్షలు బుధవారం నాటికి 22వ రోజుకు చేరాయి. అన్ని వర్గాల ప్రజలు చంద్రబాబుకు మద్దతుగా ఈ నిరసన కార్యక్రమాల్లో పాల్గొనడంతో పాటు, రిలే దీక్షలకు హాజరై సంఘీభావం తెలుపుతున్నారు. అలాగే బాబుతో నేను కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబు అరెస్టుపై వాస్తవాలను ప్రజలకు తెలియజేస్తున్నారు. ప్రధానంగా మహిళలు యువత పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాల్లో పాల్గొంటుండడం విశేషం.బుధవారం దీక్షల ముగింపు సందర్భంగా ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ చంద్రబాబు అక్రమ అరెస్టు పట్ల ప్రజల్లో ఊహించని వ్యతిరేకత వచ్చిందని, ఆయనను అన్యాయంగా జైలుకు పంపారని ప్రతి ఒక్కరూ నిశ్చిత అభిప్రాయంతో ఉన్నారని తెలిపారు. చంద్రబాబు గొప్పతనం గురించి చెప్పడానికి ఎంత సమయమైనా సరిపోదని, భవిష్యత్తుపై పాతికేళ్ల ముందే అంచనా వేయగల అనుభవజ్ఞుడని అన్నారు. ప్రస్తుతం సాఫ్ట్వేర్ రంగంలో లక్షల మంది తెలుగువారు ఉన్నత స్థానాల్లో ఉన్నారంటే దానికి కారణం బాబుగారే అన్నారు. వైజాగ్ లో హుద్ హుద్ తుఫాను బీభత్సం సృష్టించినప్పుడు, చంద్రబాబు అక్కడే ఉండి రాత్రి పగలనకా పరిస్థితిని చక్కబెట్టి ప్రజలను కన్నబిడ్డల్లా చూసుకున్నారని నాగేశ్వరరావు గుర్తుచేశారు. రాయలసీమలో భారీ వరదలు వచ్చినప్పుడు చంద్రబాబు మార్క్ అనుభవమే ప్రజల్ని కాపాడిందన్నారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా దగ్గరుండి చూసుకునే చంద్రబాబుకు, తాడేపల్లి ప్యాలెస్ దాటి అడుగు బయట పెట్టని జగన్ కు ఎంత వ్యత్యాసం ఉందో ప్రజలు గమనించాలన్నారు. ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజలను జగన్ కనీసం పట్టించు కోలేదని, పరిపాలన గురించి ఒక్కసారైనా మీడియా సమావేశం పెట్టే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. బెదిరించడం, భయపెట్టడం, కేసులు పెట్టడం, ఆక్రమించుకోవడం, దోచుకో వడం, పంచుకో వడం, దాచుకోవడం మాత్రమే జగన్ అండ్ గ్యాంగ్ చేస్తున్న గొప్ప పాలన అని నాగేశ్వరరావు విమర్శిం చారు. జగన్ చేస్తున్న పాపాలు భవిష్యత్తులో రాష్ట్రానికి శాపాలుగా మారబో తున్నాయని, ఇప్పటికే తెచ్చిన లక్షల కోట్ల అప్పులకు నెల నెలా వడ్డీలు కూడా చెల్లించలేని దుస్థితి ఏర్పడిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగులకు సకాలంలో ఫిట్మెంట్, డిఏలు ఇచ్చిన ఘనత చంద్రబాబు గారిదైతే, కనీసం జీతాలు సరిగా ఇవ్వ లేని దౌర్భాగ్యపు ముఖ్యమంత్రి పాలనలో ఉన్నందుకు చింతించాల్సి వస్తోం దన్నారు.కందుకూరు నియోజకవర్గంలోనూ స్థానిక ఎమ్మెల్యే, సామాన్యులను, టిడిపి నేతలను కేసులతో భయపెట్టి దారికి తెచ్చుకోవాలని చూస్తున్నారని ఇంటూరి నాగేశ్వరరావు ఆరోపించారు. ప్రతిపక్షం బలం పుంజుకుంటున్న విషయాన్ని పసిగట్టిన మహీధర్ రెడ్డి, ఇటీవల కాలంలో అన్ని మండలాల్లో టిడిపి నేతలను టార్గెట్ చేశారని అన్నారు. అలాంటి ఉడత బెదిరింపులకు తాము భయపడేదే లేదని నాగేశ్వరరావు స్పష్టం చేశారు. మంత్రి రోజాపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ బండారు సత్యనారా యణ మూర్తిని పోలీసులు అరెస్టు చేయటం దారుణం అన్నారు. భువనేశ్వరి గురించి, వంగలపూడి అనిత గురించి, నందమూరి ఫ్యామిలీ గురించి, పార్టీ మహిళల గురించి వైసీపీ నేతలు నోరు పారేసుకున్నప్పుడు రోజా నిద్రపోతున్నారా అని ప్రశ్నించారు. ఆమె ఇకనైనా నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడకపోతే, తెలుగు మహిళల ఆధ్వర్యంలో తగిన రీతిలో బుద్ధి చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు. రోజాకి తన పర్యాటక శాఖ గురించి కొంచెమైనా అవగాహన లేకపోవడం సిగ్గుచేటని, మంత్రి పదవికి రాజీనామా చేసి కేవలం జబర్దస్త్ షోలు చేసుకుంటే బాగుంటుందని సలహా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, క్లస్టర్ ఇంచార్జ్ లు చిలకపాటి మధుబాబు, వడ్డెళ్ళ రవిచంద్ర, బొద్దులూరి కొండ లరావు, ఉమ్మనేని సుబ్బారావు, ఘట్ట మనేని లక్ష్మీనరసింహం, బెల్లం కృష్ణమోహన్, సుదర్శి శ్రీనివాసులు, నాయకులు నాదెళ్ల వెంకట సుబ్బారావు, గోచిపాతల మోషే, షేక్ రఫీ, కూనం నరేంద్ర, రెబ్బవరపు మాల్యాద్రి, రాయపాటి శ్రీనివా సరావు, షేక్ మున్నా, వలేటి నరసింహం, సోంపల్లి మనోహర్, చిం తల సింగయ్య, బెల్లంకొండ సింగయ్య, రావుల రవి, బద్దిపూడి శిఖా మణి, చిత్తారి మల్లికార్జున, గద్దగుంట శీను, చుండూరి శీను, యర్రా మునలయ్య, దివి మాధవరావు, చిరుతోటి గిరిబాబు, షేక్ సలాం, పులి నాగరాజు, రావినూతల రమేష్, షేక్ రహంతుల్లా, మహిళా నాయకులు బత్తిన ఆదెమ్మ, అల్లం సుమతి, ముచ్చు లక్ష్మీరాజ్యం, మన్నం శైలజ, కల్లూరి శైలజ, అశ్విని, మానస, సింగ మనేని పద్మావతి, యూనిట్ ఇన్చార్జులు, వార్డు, గ్రామ పార్టీ అధ్యక్షులు అనుబంధ సంఘాల అధ్యక్షులు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

టిడిపి, సిపిఐ , జనసేన శాంతి యాత్ర

పోలీస్ వలయాలను చెందించుకొని విఆర్‌సి కూడాలికి చేరుకున్న టిడిపి నేతలు

ఆటోలో విఆర్‌సి వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి..

ఒక్కసారిగా విఆర్‌సి కూడలి వద్దకు చేరుకొని రోడ్డుపై బైటయించిన టిడిపి, సిపిఐ, జనసేన నేతలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: తెలుగుదేశం సిపిఐ జనసేన ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టు నిరసిస్తూ నెల్లూరు నగరంలో బుధవారం సాయంత్రం విఆర్ సినుండి గాంధీ బొమ్మ వరకు శాంతియుత ర్యాలీ నిర్వహించనున్న టిడిపి, సిపిఐ జనసేన నేతలు. ఈ సందర్భంగా గాంధీ బొమ్మ వద్ద జరిగిన సభలో సిపిఐ అఖిల భారత కిసాన్ సంఘ అధ్యక్షులు రావుల వెంకయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి పాలన రోజుకు శృతి మించుతున్నదని చంద్రబాబు నాయుడు అరెస్టులో ఎటువంటి స్పష్టత లేకుండా కేవలం రాజకీయ కక్షతోనే రాష్ట్ర ప్రభుత్వం చేసిందని ఆయన ఆరోపించారు. మొదటి నుంచి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలను పోలీసుల అరాచకాలను భారత కమ్యూనిస్టు పార్టీ తీవ్రంగా ఖండిస్తూనే వచ్చిందని ఈరోజు రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి చేస్తున్నటువంటి ఈ తుగ్లపాల నుంచి రాష్ట్ర ప్రజలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నదని ఆయన ఈ సందర్భంగా అన్నారు. మాజీ మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆనంరామ నారాయణరెడ్డి, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి బీద రవిచంద్ర, రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డిలు మాట్లాడుతూ ఈనెల9లేదా10వ తేదీల్లో మా నాయకుడు బయటకు వస్తున్నాడు.దమ్ముంటే టిడిపి ప్రభంజనాన్ని జగన్మోహన్ రెడ్డి అడ్డుకొని చూడు.జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయినా తరువాత రాష్ట్రం అన్ని రంగాల్లో వెనకపడింది..నిరసన చేస్తామంటే నోటీసులు పంపించారు. .అధికారాన్నిఅడ పెట్టుకొనిజులుం చేస్తున్నాడుఆంధ్రప్రదేశ్ ప్రజలు జగన్మోహన్ రెడ్డి ఈ రాష్ట్రానికి పట్టిన పీడనువదిలించుకున్నెందుకు సిద్ధంగా ఉన్నారు.రాష్ట్రంలో వ్యాపారులు, రైతులు, ఉద్యోగులు, మాజీ ఐఏయస్ అధికారులు జగన్మోహన్ తరిమికొట్టాలని పిలపిస్తున్నారు.చంద్రబాబు అరెస్టుతోనో, లోకేష్ ను అడ్డుకోనో టిడిపిని ఏం చేయలేరుపోలీసులు ఎన్ని ఆంక్షలు పెట్టినా స్వాతంత్ర ఉద్యమాన్ని తలపించారు ప్రజలు..ప్రజాస్వామ్యన్ని ఖునిచేసి.భయపెట్టి పాలన చేయాలనుకుం టున్నాడు. .మీనాన్న టీడిపిని భూ స్థాపిస్తాం అని చెప్పి కనుమరుగయ్యడుతప్పు లేని స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబు ను అరెస్ట్ చేశారు.చంద్రబాబు ను విడిచిపెట్టక పొతే జరగబోయే పరిణామలకు ముఖ్యమంత్రి భాద్యత వహించాలి రాసి వస్తుందని వారు ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య సహాయ కార్యదర్శి మాలకొండయ్య, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు జిలాని ఖాన్ భవననిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ముక్తియార్, టిడిపికి చెందిన మాజీ శాసనసభ్యులు కంభం విజయరామిరెడ్డి కురుగొండ్ల రామకృష్ణ, పాశంసునీల్, నెలవల సుబ్రహ్మణ్యం, జనసేననాయకులు మనుక్రాంత్ రెడ్డి, తదితరులతోపాటు జిల్లాలోని తెలుగుదేశం పార్టీకి చెందిన అన్ని సంఘాల సభ్యులు కార్యకర్తలు మహిళా కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొని శాంతియుతంగా తమ నిరసన కార్యక్రమాన్ని తెలియజేశారు

రామాయపట్నం పోర్టు నిర్మాణం వల్ల ఇబ్బంది పడే
మూడు గ్రామాల ప్రజలకు న్యాయంచేస్తాం: కలెక్టర్

విశాలాంధ్ర - కందుకూరు రూరల్: రామాయపట్నం పోర్టు నిర్మాణం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న మూడు గ్రామాల ప్రజలకు అన్ని విషయాలలో మేలు జరిగే నిర్ణయాలే తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ ఎం. హరినారాయణన్ అన్నారు .బుధవారం సాయంత్రం కర్లపాలెం, మొండి వారి పాలెం, సాగిచర్ల , చేవూరు తదితర గ్రామాల ప్రజలు కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి సమక్షంలో జిల్లా కలెక్టర్ హరినారా యణన్‌ను కలిసి తమ సమస్యలను తెలియజేశారు.3 గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న సమ స్యలను జిల్లా కలెక్టర్‌కు తెలియ జేయాలని ఎమ్మెల్యే మహీధర రెడ్డి తెలిపారు. కర్లపాలెం వాసు లకు స్థలాల కేటాయింపు, పరిహారం అందించడంలో ఆలస్యం జరిగిందని ,వర్షాకాలం వస్తున్న ందున తమకు ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించడానికి అన్ని చర్యలు తీసుకో వాలని ,జెట్టీలు ఏర్పాటు చేయించాలని జిల్లా కలెక్టర్ ను గ్రామస్తులు కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మీకు మంచి జరిగే నిర్ణ యాలే తీసుకుంటున్నామని, మీకు వచ్చే పరిహారం లో తగ్గించి ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశం లేదన్నారు. కర్లపాలెం గ్రామస్తులు కోరుకున్న ప్రకారం 45 ఎకరాల భూమిని ఎంపిక చేయడం జరిగిందని, దానిలో 20 ఎకరాలు కేటాయిం చడానికి సిద్ధంగా ఉన్నామని, అయితే మరో 25 ఎకరాలు సంబంధించి కోర్టు కేసు ఉన్నందున కోర్ట్ స్టే అనుసరించి తగిన నిర్ణయం తీసుకో వడం జరుగుతుందన్నారు. వారికి అనుకూలంగా స్టే వస్తే మరో అనువైన భూమిని ఇవ్వడానికి చర్యలు తీసుకుంటామన్నారు.పోర్ట్ నిర్మాణం వల్ల ఎఫెక్ట్ అయిన గ్రామాల మత్స్యకారుల కోసం జెట్టీ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామని ,భూసేకరణ కూడా త్వరలో చేపడతామని కలెక్టర్ పేర్కొన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారి విషయంలో కూడా సానుకూల నిర్ణయం తీసుకుంటామన్నారు. గతంలో ఎవరికైనా స్థలాలు గాని , ఇళ్లు గాని సక్రమంగా కొలతలు వేయకపోతే మరలా కొలతలు వేయిస్తా మన్నారు. పోర్ట్ నిర్మాణానికి డ్రెడ్జింగ్ చేయడం వల్ల ఆ ప్రాంతంలో మత్స్యకారులు వేటలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వలలు ఇసుక దిబ్బలకు తగిలి ఖరీదైన వలలు దెబ్బ తింటున్నాయని చేపలు కూడా దూరంగా లోతు ప్రాంతానికి వెళ్లడం వల్ల చేపలు ఎక్కువగా దొరకడం లేదని కలెక్టర్‌కు వివరించారు. తగిన ఆర్థిక సహాయం అందించాలని కోరారు.కలెక్టర్ అందుకు స్పందిస్తూ సంబంధిత పోర్ట్ అధికారులు ఆ మూడు గ్రామాల ప్రజలతో శనివారం 10 గంటలకు సమావేశం ఏర్పాటు చేసి వారి సమస్యలు పూర్తిగా తెలుసుకోవాలని , కోర్టు తరఫున తీసుకుంటున్న చర్యలను కూడా వారికి తెలియజేయాలని, పరిష్కార మార్గాలను కూడా చూపాలని కలెక్టర్ పోర్ట్ అధికారి ఐవీ రెడ్డికి సూచించారు.చేవూరు రావూరు భూముల విష యంపై ఎమ్మెల్యే మహీ ధర్ రెడ్డి చాలాసార్లు తమ దృష్టికి తీసుకు వచ్చారని, భూముల సంబ ంధించి నోటిఫికేషన్ జారీ చేసి భూములు తీసుకుంటామని, ఎంత ధర ఇవ్వాలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. పోర్ట్ కోసం నోటిఫై చేసిన భూములు మినహా చేవూరు గ్రామంలో అమ్మకాలు ,కొనుగోలు ,రిజిస్ట్రేషన్లకు సంబంధించి ఏ విధమైన సమస్య లేదని కలెక్టర్ వారికి తెలిపారు. ఈ మేరకు జిల్లా రిజిస్ట్రార్‌తో మాట్లాడతామన్నారు.అంతకుముందు ఎమ్మెల్యే మహిధర్ రెడ్డి రెవెన్యూ, భూ సమస్యలు ,సి పి డబ్ల్యూ ఎస్ స్కీమ్ ,మేపాడు మైనర్ ఇరిగేషన్ ట్యాంకు తదితర సమస్యలపై కలెక్టర్ హరినారాయణన్ దృష్టికి తీసుకు వచ్చి చర్చించారు. పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యేకు కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్ .కూర్మానాధ్ సబ్ కలెక్టర్ ఎస్ ఎస్ శోభిక , పోర్టు అధికారి ఐ.వి.రెడ్డి సూపరింటెంట్ ఇంజనీర్ రత్నం పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షలో ప్రతి ఒక్కరూ పాల్గొనండి

విశాలాంధ్ర - కావలి: ముసునూరు, బుడంగుంట, బాలకృష్ణారెడ్డి నగర్, వెంగళరావు నగర్, తుఫాన్ నగర్, ఇందిరానగర్, జనతా పేట సౌత్ తదితర ప్రాంతాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం 6వ తేది జరుగుతుందని ఈ కార్యక్రమంలో ప్రజలు పాల్గొని స్పెషలిస్ట్ వైద్యులు అందజేసే ఉచిత వైద్య సేవలు సద్వినియోగం చేసుకొని, ఉచితంగా అందించే మందులు తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ప్రజలకు సూచించారు. వెంగళరావు నగర్ లోని శ్రీ పొట్టి శ్రీరాములు మున్సిపల్ హైస్కూల్ ప్రాంగణంలో "జగనన్న ఆరోగ్య సురక్ష" కార్యక్రమ ఏర్పాట్లపై డాక్టర్ రమ్య సారథ్యం లోని వైద్య బృందం బుధవారం ఎమ్మెల్యే తో ఆయన నివాసంలో చర్చించారు. ముందుగా ఎమ్మెల్యే కు బిపి చెక్ చేసి అనంతరం జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే లో పాల్గొన్న ఎమ్మెల్యే తో థంబ్ వేయించారు. ఈ కార్యక్రమంలో ముసునూరు 1వ వార్డు సచివాలయం హెల్త్ సెక్రెటరీ విజయలక్ష్మి, వైద్య సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

కసుమూరులో ఉరుసు మహొత్సవాలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: శ్రీ హజరత్ సయ్యద్ కరీముల్లాషా ఖాదరి (వురఫ్) కాలేషాపీర్ మస్తన్ వలి రహమతుల్లా అలైహిగారి 246వ గంధ ఉరుసు మహొత్సవానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కల్గకుండా ఉరుసు మహొత్సవాలను ఘనంగా నిర్వహించేలా అన్నీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని నెల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారి మలోల పేర్కొన్నారు. వెంకటాచలం మండలం, కసుమూరు గ్రామంలో ఈ నెల 11వ తేదీ నుండి 13వ తేదీ వరకు శ్రీ శ్రీ శ్రీ హజరత్ సయ్యద్ కరీముల్లాషా ఖాదరి (వురఫ్) కాలేషాపీర్ మస్తన్ వలి రహమతుల్లా అలైహిగారి 246వ గంధ ఉరుసు మహొత్సవాలు జరగనున్న నేపధ్యంలో బుధవారం సాయంత్రం కసుమూరులో నెల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారి మాలోల 246వ గంధ ఉరుసు మహొత్సవాల ముందస్తు ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆర్డిఓ శ్రీ మలోల మాట్లాడుతూ, ఈ నెల 11వ తేదీ నుండి 13వ తేదీ వరకు వెంకటాచలం మండలం, కసుమూరు గ్రామంలో జరగనున్న 246వ గంధ ఉరుసు మహొత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కల్గకుండా ఉరుసు మహొత్సవాలను ప్రశాంతమైన వాతావరణంలో ఘనంగా నిర్వహించేలా అన్నీ శాఖల అధికారులు ముందస్తు ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలన్నారు. వచ్చే భక్తులకు అవసరమైన త్రాగునీటి సౌకర్యం ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గ్రామ పంచాయతీ వారు యాత్రికులకు ఇబ్బంది లేకుండా ఉరుసు ఉత్సవాలు జరుగు ప్రతిరోజు అన్ని వేళలో ఎప్పటికప్పుడు దర్గా పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ బిచింగ్ పౌడర్ చల్లుతూ పారిశుద్ధ్య ఏర్పాట్లు పటిష్టంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. త్రాగునీటి ట్యాంకుల యందు క్లోరినేషన్ చేయాలని తాత్కాలిక మరుగుదొడ్లు కూడా నిర్మించాలని సూచించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తి స్థాయిలో భద్రతా చర్యలతో పాటు పార్కింగ్ ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని పోలీస్ అధికారులను సూచించారు. భక్తుల సౌకర్యం మేరకు ఆయా రూట్లలో ఆర్టీసీ బస్సులు నడిపేందుకు చర్యలు చేపట్టాలని ఆర్టిసి డిపో అధికారులను ఆదేశించారు. భక్తులకు అత్యవసర సమయంలో చికిత్స అందించేందుకు అవసరమైన మందులతో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని సంబంధిత వైద్యులను సూచించారు. విద్యుత్ శాఖ వారు ఉరుసు ఉత్సవాల దినాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలనీ అవసరమైతే ప్రత్యేక ట్రాన్స్ఫారం కూడా ఏర్పాటు చేయాలన్నారు. అగ్నిమాపక శాఖ వారు ఉత్సవాలలో ఎలాంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా ఉండుటకు గాను అవసరమైన అగ్నిమాపక నిరోధక యంత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. వక్ఫ్ బోర్డు అధికారులు ఉరుసు ఉత్సవాలు ఘనంగా జరిగేలా సంబంధిత శాఖతో సమన్వయం చేసుకోవాలన్నారు.ఈ సమావేశంలో దర్గా ముజావర్లు ఆసిఫ్, మునవర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దళితులపై దాడులు, దౌర్జన్యాలు ఎక్కువైంది

- దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి

విశాలాంధ్ర - కావలి: దళితులపై దాడులు, దౌర్జన్యాలు ఎక్కువైపోయాయని దళితులకు ఆ దేవుడే దిక్కు అని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి పేర్కొన్నారు. బుధవారం కావలి ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం కార్యాలయ ఏవో కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ మల్లి మాట్లాడుతూ జగనన్న రాజ్యంలో దళితులకు, గిరిజనులకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల విశాఖపట్నంలో గాంధీ జయంతి రోజు విశాఖపట్నంలోని పద్మనాభం పోలీస్ స్టేషన్లో దళితులను తీసుకువచ్చి చితకొట్టి కాలు చేయి విరిచారని, తద్వారా చిత్రహింసలకు గురి చేశారని తెలిపారు. పాపు అనే యువకుడిని అసలు ఏ ఎముక లేకుండా పోలీస్ స్టేషన్ వెనుకకు తీసుకువెళ్లి కొట్టారని అన్నారు. గ్రామంలో పరిష్కారం చేసుకుంటారా.. మాకు డబ్బులు ఇవ్వకుండా.. అంటూ చితకొట్టారని, ఇది అన్యాయమని తెలిపారు. అలాగే విశాఖపట్నంలోని డాక్టర్ సుధాకర్ రావును కాళ్లు, చేతులు కట్టి తోపుడు బండిపై ఊరంతా తిప్పి కొట్టారని, ఆ అవమానంతో అతను మరణించారని తెలియజేశారు. అలాగే ఎమ్మెల్సీ సుబ్రహ్మణ్యం డ్రైవర్‌ను కూడా చంపి డోర్ డెలివరీ ఇచ్చారని అన్నారు. ఈ సంఘటనలే కాకుండా ప్రతినిత్యం దళిత, గిరిజనులకు అధికార పార్టీ వారు చెప్పిన వారిని పోలీసులు చితక్కొడుతున్నారని, జగనన్న రాజ్యంలో క్రూరమైన హింస దళితులపై ప్రయోగిస్తున్నారని అన్నారు. కనీసం మానవత్వం కూడా లేకుండా సాటి దళితుల పట్ల సానుభూతి చూపకుండా జగనన్న నవ్వుకుంటున్నారని, ఇట్లాంటి దుర్మార్గులకు ప్రజలు వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జరుగుమల్లి విజయరత్నం, వెంకటరత్నం, ముక్కు మోహన్ రావు, లక్ష్మినర్సు, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

శాంతియుత ర్యాలీకి వెళ్ళడానికి లేదు

- టీడీపీ ఇన్చార్జ్ సుబ్బానాయుడు హౌస్ అరెస్ట్ కు యత్నం

విశాలాంధ్ర - కావలి : రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా బుధవారం సాయంత్రం తెలుగుదేశం, జనసేన, సీపీఐ పార్టీల ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని విఆర్ సి సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహం నుండి గాంధీ మహాత్ముని విగ్రహం వరకు జరుగు శాంతియుత ర్యాలీకి పోవుటకు అనుమతి లేదని పోలీసులు తెలు గుదేశం పార్టీ ఇన్చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడుని బుధవారం హౌస్ అరెస్ట్ కు యత్నం చేశారు. భారీగా పోలీసులను కావలి పార్టీ కార్యాలయం నందు మొహరించడంతో ఏమి జరుగుతుందో అర్ధం కాని పరిస్థితి ఏర్పడింది. ఎవరెన్ని అరెస్టులు చేసినా నిరసన ర్యాలీలో పాల్గొని చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా సంఘీభావం తెలియజేస్తానని సుబ్బానాయుడు వారికి తెలిపారు

ఇసుక అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు పట్టివేత

విశాలాంధ్ర- లింగసముద్రం: మండల పరిధిలోని వీరరాఘువని కూడా గ్రామ సమీపంలో గల మన్నేరు నది నుండి ఎలాంటి అనుమతి లేకుండా రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను ఎస్ఐ బాజీ బాబు సిబ్బందితో కలిసి బుధవారం పట్టుకున్నారు ట్రాక్టర్ల డ్రైవర్ల పై కేసు నమోదు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు

ఏపీ క్విట్ జగన్ "నినాదం ఊపందుకుంది

- బీదర్ రవిచంద్ర టిడిపి జాతీయ కార్యదర్శి

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: వైనాట్ 175 అన్న జగన్ నినాదం తారుమారై... టీడీపీ విషయంలో నిజం కానుంది. అల్లూరు మండలంలోని పోలేరమ్మ దేవస్థానం వద్ద నూతనంగా నిర్మిస్తున్న తెలుగుదేశం పార్టీ మండల కార్యాలయ నిర్మాణ పనులను పరిశీలించి, అనంతరం స్థానిక తెలుగుదేశం పార్టీ నేతలతో పలు అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా మీడియాతో బీద మాట్లాడుతూతెలుగుదేశం పార్టీపై నిరాధార ఆరోపణలు, టిడిపి నేతల పై అక్రమ కేసులు,అక్రమ అరెస్టులు,అణచివేత ధోరణితో జగన్ రెడ్డి వ్యవహరిస్తున్నాడు.ప్రజా సమస్యలతో సహా రాష్ట్రానికి సంబంధించిన ఏ సమస్య లేవనెత్తినా, ప్రభుత్వ అవినీతిని ప్రశ్నించినా అక్రమ అరెస్టులకు పాల్పడటం జగన్ రెడ్డికి, పోలీస్ వ్యవస్థకు పరిపాటిగా మారింది. స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ లో అవినీతి జరిగిందని ఆరోపణలు చేసి, చంద్రబాబు ని అన్యాయంగా జైలుకు పంపి దాదాపు మూడు వారాలు దాటింది. ఇంతవరకు ఒక్క ఆధారం బయట పెట్టలేకపోయారు.స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి, రాష్ట్రవ్యాప్తంగా 42 శిక్షణా కేంద్రాలు తెరిచి ఆంధ్రప్రదేశ్ యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించిన గొప్ప ప్రాజెక్ట్ ను జగన్ రెడ్డి తన విద్వేషానికి బలిచేశాడు. రాష్ట్ర యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పించడం,ఉపాధి, ఉద్యోగాలు సృష్టించడం చంద్రబాబు చేసిన నేరంగా జగన్ మోహన్ రెడ్డి భావిస్తున్నాడు. యువత అంటే చేపలు.మాంసం అమ్ముకోవడమో, గొడ్డుచాకిరీ చేయాలని వైసీపీ నేతలు కోరుకుంటున్నారు, అలా కాదని నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చినా, లక్షల రూపాయల జీతం వచ్చే ఉద్యోగాలు ఇప్పిస్తే జగన్ రెడ్డి కి నచ్చదు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.280 కోట్లు ఖర్చుపెట్టి, ప్రతి ఇంటికీ కేవలం రూ.149 లకే టీవీ, ఇంటర్నెట్, టెలిఫోన్ సౌకర్యం అందించిన గొప్ప ప్రాజెక్ట్ "ఫైబర్ నెట్" పై కూడా వైసీపీ నేతలు బురదజల్లుతున్నారు.పోర్చుగీస్ ప్రభుత్వ సంస్థ, అమెరికాకు చెందిన సిస్కో కంపెనీలు ఫైబర్ నెట్ ప్రాజెక్ట్ కు అవసరమైన అన్నిరకాల సామాగ్రి అందించారు. రాష్ట్రమంతా 24 వేలకిలోమీటర్ల ఫైబర్ ఆప్టిక్ కేబుల్ వేయబడింది. ఇంత స్పష్టంగా ప్రాజెక్ట్ ఫలితాలు కళ్లకు కట్టినట్లు కనిపిస్తుంటే, అవినీతికి ఆస్కారం ఎక్కడుంది? దేశంలో ఏ ప్రభుత్వ ముఖ్యమంత్రి అమలుచేయని విధంగా ఫైబర్ నెట్ ప్రాజెక్ట్ ను రాష్ట్రంలో అమల్లోకి తీసుకొచ్చి, మారుమూల ప్రాంతాలకు కూడా టీవీ, ఇంటర్నెట్, టెలిఫోన్ సౌకర్యాలతో కూడిన 10లక్షల కనెక్షన్ లను చంద్రబాబునాయుడు అందించారు. పేదలకు ఇంటర్నెట్.. టీవీ.. టెలిఫోన్ కనెక్షన్‌ను తక్కువ ధరకు అందించడమే చంద్రబాబు చేసిన నేరమా? చంద్రబాబు నాయుడు అమలు చేసిన ఈ ప్రాజెక్ట్ కోసం జగన్ రెడ్డి వచ్చాక రూపాయి ఖర్చు పెట్టింది లేదు. టీడీపీ ప్రభుత్వం రూ.280 కోట్లతో అమలుచేసిన ప్రాజెక్ట్ ద్వారా ఏటా రూ.150 కోట్లు దండుకుంటున్నాడు.
చంద్రబాబు రూ.149 లకే అందించిన సౌకర్యాలను జగన్ రెడ్డి తన దోపిడీకోసం రూ.349 లకు పెంచాడు. అని రవిచంద్ర ఆరోపించారు.

నగర శాసనసభ్యులుఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: నెల్లూరు నగరంలోని విజయమహల్ గేటు సమీపంలోని ఎం.సి.యస్. కళ్యాణ మండపం నందు 44, 45, 46వ డివిజన్లకు సంబంధించిన వై.ఎస్.ఆర్.సి.పి. నాయకులు, కార్యకర్తలతో నగర శాసనసభ్యులు డాక్టర్ పి. అనీల్ కుమార్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో ప్రజల ఆరోగ్యమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మెరుగుగా ప్రజల్లోకి తీసుకెళ్తామని, ప్రజల ఆరోగ్య రక్షణే ప్రధాన లక్ష్యంగా పని చేయాలన్నారు. విద్య, వైద్యానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పెద్ద పీట వేస్తున్నారని, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలందరూ వినియోగించుకునే విధంగా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు నీలి రాఘవరావు, ముదిరెడ్డి వేదవతి సుబ్బారెడ్డి, వేలూరు మహేష్‌లు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై చైతన్యం కల్పించండి

---- జర్నలిస్టులకు ట్రాఫిక్ డిఎస్పి పిలుపు ----

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలపై చైతన్యం కల్పించాలని నెల్లూరు ట్రాఫిక్ డిఎస్పి అబ్దుల్ సుబహాన్ జర్నలిస్టులకు పిలుపునిచ్చారు. నెల్లూరులోని టౌన్ హాల్ సమావేశ మందిరంలో బుధవారం ఏపీఎంఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వాహనాలు నడిపేవారు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటిం చాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు దగ్గర ఉంచుకోవాలని సూచించారు. వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. కారు ఇతర వాహనాలు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ ధరించాలని సూచిం చారు. జర్నలిస్టులకు ఎప్పుడూ అండదండలందిస్తామని పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలపై జర్నలిస్టులు తమ వంతు బాధ్యతగా ప్రజల్లో అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీఎ ంఎఫ్ జిల్లా కన్వీనర్ ఐ మల్లికార్జున, కో కన్వీనర్ ఎం. శ్రీహరి, సీనియర్ జర్నలిస్ట్ వెంకటేశ్వర్లు, అంతిమ తీర్పు దినపత్రిక జిల్లాబ్యూరోఇంచార్జ్ ఎండి.నయీమ్‌ఖాన్, సందాని, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు

40లక్షలతో సీసీ రోడ్లు - సైడ్ డ్రైన్స్ నిర్మాణాలు

రూ.60 లక్షలతో 33వడివిజన్‌లో అభివృద్ధి నిర్మాణ పనులకు ఎంపి ఆదాల శంకుస్థాపనలు

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: రూ.20లక్షలతో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ భవనం నిర్మాణంఎంపీ ఆదాలకు అడుగడుగునా పూలవర్షంతో స్వాగతం అందించిన స్థానిక ప్రజలు, మంగళహారతులు, భారీగా బాణాసంచాల సంబరాలతో ఘన స్వాగతంలితనకు అభిమానంతో ఆప్యాయతను అందించి, స్వాగతం పలికిన 33వ డివిజన్ ప్రజలకు ఎంపీ ఆదాల కృతజ్ఞతలు తెలిపారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 33వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లో జరుగుతున్న అభివృద్ధి నిర్మాణ పనుల్లో భాగంగా బుధవారం పలు అభివృద్ధి నిర్మాణ కార్యక్రమాలకు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇంచార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి శంకుస్థాపన చేయడం జరిగింది. 33వ డివిజన్లోని చిన్నతాతయ్య స్కూలు వెనుక వైపు వెంగళరావునగర్ బీ బ్లాక్ రామాలయం వీధి సమీపంలో రూ.40 లక్షల నిధులతో సిమెంట్ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణ పనులకు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి గారు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా ఆ ప్రాంతంలో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ భవనం నిర్మాణంకు 20 లక్షల రూపాయలు మంజూరు చేసిన ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి డివిజన్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ భవనం నిర్మాణ పనులకు కూడా శంకుస్థాపన చేయడం జరిగింది. డివిజన్లో పెద్ద ఎత్తున అభివృద్ధి నిర్మాణ కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్న ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డిని స్థానిక ప్రజలు అభినందిస్తున్నారు. అదేవిధంగా పేదవారు ఎక్కువగా నివసించే వెంగళరావునగర్లో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ భవనం నిర్మాణంకు ప్రత్యేకంగా నిధులు కేటాయించి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం ప్రశంసనీయమని స్థానిక ప్రజలు బహిరంగంగా వ్యాఖ్యానించారు. పలు అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసేందుకు 33వ డివిజన్ వెంగళరావునగర్ రామాలయం వీధికి విచ్చేసిన ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డికి డివిజన్ వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు అపూర్వ ఘన స్వాగతం అందించారు. పూలవర్షం కురిపిస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. భారీగా బాణాసంచాలు పేల్చి, మేళతాళాలతో అభిమాన నాయకులు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి రాక సందర్భంగా డివిజన్ ప్రజలు సంబరాలు జరుపుకున్నారు. లిఅభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వెంగళరావు నగర్ రామాలయం వీధికి విచ్చేసిన ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి రాకతో ఈ ప్రాంతమంతా జనసంద్రంగా మారింది. ఎటు చూస్తున్నా ఇసుక వేస్తే రాలనంతగా స్థానిక ప్రజలు అత్యధిక హాజరయ్యారు. వెంగళరావునగర్ రామాయణం వీధిలో పండుగ వాతావరణం కనిపించిందిలి తనపై అభిమానం చూపుతూ ఆప్యాయత ఘన స్వాగతం అందించిన స్థానిక డివిజన్ వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలకు, ప్రజలకు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డిగారు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర మేయర్ పొట్లూరి స్రవంతి, మాజీ డీసీసీబీ చైర్మన్ ఆనం విజయకుమార్ రెడ్డి, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, 33వ డివిజన్ ఇంచార్జిలు బెజవాడ మేఘనాథ్ సింగ్(క్లస్టర్ -4 అధ్యక్షులు), అలగరా ప్రభాకర్, స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు అశోక్ దాస్, గాలి మోషే, వెంకటేశ్వర్లు, హరి, అశోక్, నారాయణ, బల్లి రాజా, విలియమ్స్, రాజేష్, రాజమ్మ, లక్ష్మీ, కీర్తనమ్మ, అబ్దుల్ ఘని, ముజమిల్, ఎన్ పవన్ కుమార్ గౌడ్, షేక్ మహిలిమ్ భాష, షేక్ మీరామొహిద్దీన్, వీ చంద్రశేఖర్, జియాభాయ్, సుందరయ్య, శిరీషా, అరవ మేరీ, దర్శి విజయ్ తదితరులతోపాటు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు సన్నపురెడ్డి పెంచలరెడ్డి, స్వర్ణ వెంకయ్య, సిహెచ్ హరిబాబు యాదవ్, చెన్నారెడ్డి నవీన్ కుమార్ రెడ్డి, చెన్నారెడ్డి హరిచంద్రారెడ్డి, జడ్పిటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి, జిల్లా వైస్సార్సీపీ మహిళా అధ్యక్షురాలు మొయిల్లా గౌరీ, జిల్లా వైస్సార్సీపీ యూత్ వింగ్ అధ్యక్షులు మంగళ్లపూడి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యదర్శి వేలూరు శివ సునీల్ కుమార్ రెడ్డి, జిల్లా కార్యదర్శి షేక్ రియాజ్, జిల్లా వైస్సార్సీపీ ఎస్టీ సెల్ అధ్యక్షులు పాలకీర్తి రవికుమార్, రూరల్ మండలం క్లస్టర్స్ అధ్యక్షులు ముడియాల రామిరెడ్డి, పాతపాటి పుల్లారెడ్డి, టీవీఎస్ కమల్, జేసిఎస్ కన్వీనర్ మొయిల్లా సురేష్ రెడ్డి, కార్పొరేటర్లు ఒరిస్సా శ్రీనివాసులు రెడ్డి, మూలే విజయభాస్కర్ రెడ్డి, తాళ్లూరు అవినాష్, డాక్టర్ షేక్ సత్తార్, బొబ్బల శ్రీనివాసులు యాదవ్, కో ఆప్షన్ సభ్యులు నూనె మల్లికార్జున యాదవ్, సయ్యద్ మొబినా, నాయకులు బోయిల్ల ఆదిరెడ్డి, అయిరెడ్డి సుబ్బారెడ్డి, యాకసిరి శరత్ చంద్ర, సన్నపురెడ్డి వెంకటసుబ్బారెడ్డి, నెల్లూరు మదన్ మోహన్ రెడ్డి, జిల్లా బిఎస్ఎన్ఎల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు వేలూరు శ్రీధర్ రెడ్డి, కొండేటి నరసింహారావు, జిల్లా పార్టీ ఈసీ సభ్యులు సీహెచ్ సూరిబాబు, పొట్లూరి జయవర్ధన్, కొండేటి శివారెడ్డి, కొండా సాయిరెడ్డి,తాళ్లూరి సురేష్ బాబు, రొంపిచర్ల సుబ్బారెడ్డి, కువ్వాకొల్లు బాబ్జి యాదవ్, పచ్చా రవి, వారాల లక్ష్మినారాయణ, అబుబక్కర్, షేక్ నవాబ్ జాన్, వైస్సార్సీపీ మహిళా నాయకురాళ్లు ముంగమూరు భార్గవిరెడ్డి, నందూరి హరితరెడ్డి, అమర్నాథ్, నాయబ్ రసూల్, మైపాడు అల్లాబక్షు, పీ. చంద్రమౌళి, యం రామయ్య, బెల్లంకొండ వెంకయ్య, మల్లికార్జునరెడ్డి, ఖాదర్ మస్తాన్, జాకీర్, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, వార్డు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.